కంటి వెలుగుతో పేదల కళ్లలో ఆనందం



ఇబ్రహీంపట్నం: వృద్ధుడికి కళ్లద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో కంటివెలుగు ప్రారంభం

ఇబ్రహీంపట్నం రూరల్: పేదల కళ్లలో ఆనందం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని పాతబస్టాండ్ ఆవరణంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు టార్గెట్ పెట్టుకొని కంటి రోగులను ఎన్‌రోల్ చేపించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటాచారి, తహసీల్దార్ రామ్మోహన్, సీడీపీఓ శాంతిశ్రీ, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి, వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్లు పద్మమ్మ, సూజాత, మంద సుధాకర్, బానుబాబు, మంగ, మమత, కమిషనర్ యూసఫ్, నాయకులు పాల్గొన్నారు.

దండుమైలారం, తులేకలాన్‌లో..

ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కృపేశ్, జెడ్పీటీసీ మహిపాల్ గురువారం ప్రారంభించారు. ఎంపీడీఓ జయరాం విజయ్, సర్పంచ్ మల్లీశ్వరి, ఎంపీటీసీ అనుసూయ, అరుణ, వైద్యాధికారి డాక్టర్ పున్నం, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని తులేకలాన్‌లో వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ నాగమణి, ఉప సర్పంచ్ రాజీ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మండల ఏఈ ఇంద్రాసేనారెడ్డి పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో..

తలకొండపల్లి: మండల కేంద్రంతో పాటు చంద్రధనలో ఎంపీపీ నిర్మల గురువారం కంటివెలుగు కేంద్రాలను ప్రారభించారు. ఈ కార్యక్రమం జూన్ 5 వరకు కొనసాగుతుందన్నారు. సర్పంచ్‌లు కుమార్, లలితమ్మ, ఎంపీడీఓ శ్రీకాంత్, ఉప సర్పంచ్‌లు అనిల్, సుధాకర్, ఎంపీటీసీలు హేమరాజు, సుధాకర్‌రెడ్డి, కార్యదర్శులు రాఘవేందర్, శ్రీరాం, హెచ్ఈఓ రవికుమార్, రామచంద్రయ్య, హెచ్ఎస్ నాగమల్లీశ్వరి, లావణ్య, జ్యోతయ్య, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, వైద్యులు కల్పన, శ్వేత, సైదమ్మ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

యాచారం మండలంలో..

యాచారం: మండల పరిధిలోని యాచారం, చింతుల్ల గ్రామాల్లో గురువారం కంటి వెలుగు పథకాన్ని ఎంపీపీ కొప్పు సుకన్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, ఎంపీడీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ సుచరిత, యాచారం సీఐ లింగయ్య, వైద్యాధికారులు ప్రియాంక, రాజ్యలక్ష్మి, యాచారం సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచాల, ఆరుట్ల పీహెచ్‌సీల్లో..

మంచాల: మంచాల, ఆరుట్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నర్మద, జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యరెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ సీఈఓ రంగారావు, సర్పంచ్‌లు అనిరెడ్డి జగన్‌రెడ్డి, కొంగర విష్ణు వర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఎడ్మా నరేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్, చీరాల రమేష్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ అనిత, మంచాల సీఐ వెంకటేశం, వైద్యులు శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కిరణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



యాచారం: కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుకన్య



హయత్‌నగర్: కంటివెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న చెర్‌పర్సన్ స్వప్న

మైసిగండిలో..

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్.. జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ తులసీరాంనాయక్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కళ్లజోళ్లతో పాటు, మందులను సైతం అందించడం జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి,వెజెడ్పీటీసీ విజితారెడ్డి, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ రామకృష్ణ, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సీడీపీఓ సక్కుబాయి, సీఐ ఉపేందర్, నాయకులు ఉన్నారు.

పెద్దంబర్‌పేట, తుర్కయంజాల మున్సిపాలిటీలో...

హయత్‌నగర్: పెద్దంబర్‌పేట మున్సిపాలిటీ 1వ వార్డులో కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న ప్రారంభించారు. వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కమిషనర్ సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో...

తుర్కయాంజాల్ మున్సిపాలిటీ ఉమర్‌ఖాన్ గూడలో కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనూరాధ ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్ శ్రీలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ జ్యోతి పాల్గొన్నారు.



తలకొండపల్లి: కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నన్న ఎంపీపీ నిర్మల

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీలో గురువారం సర్పంచ్ చెరుకు కిరణ్‌కుమార్‌గౌడ్ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ బుర్ర రేఖా, జెడ్పీటీసీ బింగి దాసుగౌడ్, వైస్ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీఓ మీరాబాయి, మెడికల్ అధికారిణి డాక్టర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల, ఇర్విన్ పీహెచ్‌సీలలో..

మాడ్గుల: మాడ్గుల, ఇర్విన్ పీహెచ్‌సీలలో గురువారం ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జంగయ్యగౌడ్, జిల్లా ఎంపీటీసీల ఫోరం కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపల్లి గ్రామంలో...

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ అనురాధ పత్యానాయక్, ఎంపీపీ అనిత విజయ్ ప్రారంభించారు. సర్పంచ్ మంజుల యాదయ్య, ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

అభివృద్ధి పనులు ప్రారంభం



కిచెన్ షెడ్ పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్లు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి రాగన్నగూడలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.17.50 లక్షలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు కౌన్సిలర్లు మేతరి అనురాధ, మర్రి మాధవి గురువారం శంకుస్థాపన చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, వాటర్ ట్యాంక్, ఎలక్ట్రీషియన్ పనులతో పాటు, మరమ్మతులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, నాయకులు సామ భీంరెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, మేతరి దర్శన్, రేవల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జాపాలకు రూ.20 లక్షలు మంజూరు



ఎమ్మెల్యే మంచిరెడ్డితో బీఆర్ఎస్ నాయకులు

మంచాల: గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంచాల మండలంలోని జాపాల గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గురువారం రూ.20లక్షలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో జాపాల గ్రామ ఉప సర్పంచ్ మల్లప్ప, బీఆర్ఎస్ నాయకులు నాగరాజు, చంద్రకాంత్, సతీష్, నోముల కుమార్, సంజీవ, వట్టి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయండి

డీఆర్‌డీఓ పీడీ ప్రభాకర్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

ఆమనగల్లు: ప్రభుత్వం అందిస్తున్న రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు సకాలంలో పూర్తిచేయాలని డీఆర్‌డీఓ పీడీ ప్రభాకర్ కోరారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లోగురువారం సంయుక్త బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన వివిధ బ్యాంకుల మేనేజర్లు, ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహిళాసంఘాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు డీఆర్‌డీఏ మరియు వివిధ కార్పొరేషన్ల నుంచి మంజూరైన రుణాలను సకాలంలో అందించాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం రుణాలను పూర్తిగా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు ఫారూక్‌హుస్సేన్, రాఘవులు, ఏపీడీ జంగారెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి, ఏఓలు శ్రీలత, అరుణకుమారి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

వితంతువులకు సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న పాస్టర్ కిరణ్

ఆమనగల్లు: మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో గురువారం ఇబ్రహీంపట్నం ఆల్ఫా ఒమేగా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వితంతు కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కిరణ్ ఏలైజ, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కేసు నమోదు

తలకొండపల్లి: అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా మద్యం అమ్మినట్లు రుజువైతే కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ అధికారి రాజేందర్ స్పష్టం చేశారు. గురువారం రాజేందర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు పక్కా సమాచారంతో మండల పరిధిలోని తాళ్లగుట్ట తండాలో దాడులు చేయగా.. తండాకు చెందిన పాత్లావత్తు ముత్యాలు వద్ద లీటర్ మద్యం లభించింది. ఆమెను తహసీల్దార్ కృష్ణ వద్ద బైండోవర్ చేశారు. తదనంతరం సొంత పూచీకత్తుపై ఆమెను వదిలివేశారు. చట్టవ్యతిరేకంగా ఎవరైనా మద్యం అమ్మడం, తయారుచేయడం వంటివి దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత



కడ్తాల్: బాధితులకు నగదు అందజేస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన వరికుప్పల శివ మూడురోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు గురువారం ఉదయం బాధితుడిని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. మహేశ్, శివ ఉన్నారు.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని శివాలయం కాలనీకి చెందిన కమ్లీకర్ రాజు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి తక్షణ సాయంగా బాధితుడికి రూ.5వేలను ట్రస్ట్ సభ్యుల ద్వారా బాధితుడికి గురువారం అందజేశారు. రాజుకు మెరుగైన వైద్యం అందించేందుకు ఫౌండేషన్ మరింత సాయం అందిస్తుందని సభ్యులు యాదగిరి తెలిపారు. రఘు, శివ, లింగం ఉన్నారు.

రూ.5000 అందజేత..

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్‌కు చెందిన నర్సింహ రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి గురువారం చుక్కాపూర్‌కు వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వ్యక్తిగతంగా రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. బీజేవైఎం రాష్ట్ర నాయకులు పాండు, శేఖర్‌రెడ్డి, రాములు, మహేష్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి..

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామంలో సుబ్బురు వినోద్‌కుమార్ మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ గురువారం దండుమైలారం చేరుకొని వినోద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసహాయం అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం



ఆమనగల్లు: బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
- బాధితులకు చెక్కుల అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణానికి చెందిన అజ్రకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద రూ.2 లక్షలు మంజూరయ్యాయి. హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో గురువారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.2లక్షల చెక్కును అజ్రకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్, స్థానిక నాయకులు శివలింగం, మహమూద్, హేమ్లు, బావుజీ, రాములు తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష చెక్కు అందజేత

తలకొండపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తలకొండపల్లి వెల్జాల్‌కు చెందన ఆయిల్ రమేష్‌గౌడ్‌కు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.1,00,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. గురువారం శ్రీనివాస్‌యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు వెల్జాల్‌లో చెక్కు అందజేశారు. వారికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహ్మాన్, యాదయ్య, దస్తగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని పోచమ్మగుడి వద్ద గురువారం సీసీ రోడ్డు పనులను స్థానిక యాదవసంఘం నాయకుడు బైకని శ్రీశైలం యాదవ్ ప్రారంభించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో రోడ్డు వేస్తున్నట్లు బైకని శ్రీశైలంయాదవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య, జనిగల గిరి, నర్సింహ, రాములు, వెంకటయ్య, అశోక్‌యాదవ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అబ్దుల్లాపూర్‌మెట్: తారామతిపేట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తారమతిపేట, సద్దుపల్లి గ్రామాలతో పాటు పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

గొర్లకాపరుల సంక్షేమానికి ప్రాధాన్యత

మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్

తలకొండపల్లి: గొర్రెలు, మేకల పెంపకందార్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంక్షేమ సంఘం -2023 నూతన సంవత్సరక్యాలెండర్‌ను ఆయన, సంఘం నాయకులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. గొర్రెల, మేకల సంరక్షణకోసం, వాటి షెడ్ల నిర్మాణానికై అవసరమైన నిధులు మంజూర్‌కు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఐక్యతతో సమస్యలు పరిష్కరించుకుందాం అన్నారు. కార్యక్రమంలో సంఘం మండలఅధ్యక్షుడు పెంటయ్య, ఉపాధ్యక్షుడు మల్లయ్య, శ్రీశైలం, రవీందర్, యాదయ్య, శివ, ఎస్ఐ వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌యాదవ్, సంఘం నాయకులు

యువత క్రీడల్లో రాణించాలి



మాడ్గుల: విజయచిహ్నం చూపిస్తున్న వరప్రసాద్‌రెడ్డి, క్రీడాకారులు

మాడ్గుల: గ్రామీణ, గిరిజన తండాల యువతీయువకులు క్రీడల్లో రాణించాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని కూబ్యాతండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులను వరప్రసాద్‌రెడ్డి అందజేశారు. మొదటి బహుమతి పొందిన కూబ్యాతండా జట్టుకు రూ.32వేల నగదు, మెమోంటో.. ద్వితీయ బహుమతి పొందిన జట్టుకు రూ.18 వేల నగదు, మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాషా, హరిలాల్, దీప్లానాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం..

కడ్తాల్: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోవిందాయిపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు ఉన్నారు.

పిల్లల చదువు, వసతి బాధ్యత ప్రభుత్వానిదే



పిల్లలను బాలల సంరక్షణా కేంద్రానికి తీసుకువెళ్తున్న అధికారులు

- డీసీపీఓ ప్రవీణ్‌కుమార్
- బాలల సంరక్షణా కేంద్రానికి పిల్లలు

తలకొండపల్లి: మండల కేంద్రానికి చెందిన ముగ్గురు పిల్లలను గురువారం బాలల సంరక్షణా కేంద్రానికి తరలించారు. వారికి విద్యాబుద్ధులు నేర్పి వారిని సమాజం గౌరవించే విధంగా తీర్చిదిద్దుతామని డీసీపీఓ (డిస్ట్రిక్ట్ ప్రొటెక్షన్ ఆఫీసర్) ప్రవీణ్ కుమార్ అన్నారు. పిల్లలకు ఉన్నత విద్యనందించి వారి సంరక్షణ బాధ్యత ప్రభుత్వమే చూసుకుంటుందని సీడీపీఓ సక్కుబాయి అన్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన ముగ్గురు పిల్లలు అమ్మానాన్న తోడులేకపోవడంతో వారి నాయనమ్మ పార్వతమ్మ సంరక్షణలో ఉంటున్నారు. రెండవ తరగతి బాబు, 4వ తరగతి, 5వ తరగతి ఇద్దరు అమ్మాయిలు చదువుతున్నారు. పిల్లల పోషణ భారం కావడంతో వారి నానమ్మ సర్పంచ్ లలితమ్మకు సాయం చేయాలని వారి చదువుకు దారిచూపాలని అర్థించింది. ఈ విషయాన్ని పీఏఆర్ఏ–హెచ్ఆర్‌సీ జిల్లా ఆర్గనైజర్ కొమ్ము తిరుపతికి సర్పంచ్ తెలియజేసింది. ఆయన సలహా మేరకు జిల్లా బాలల సంరక్షణా కేంద్రం అధికారులను సంప్రదించారు. ఈ మేరకు గురువారం డీసీపీఓ ప్రవీణ్‌కుమార్, సీడీపీఓ సక్కుబాయి మండల కేంద్రానికి చేరుకొని పిల్లల వివరాలు తెలుసుకున్నారు. ముగ్గురు పిల్లలను తీసుకొని హైదరాబాద్‌లోని వట్టినాగులు బాలల సంరక్షణా కేంద్రానికి తరలించారు. పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉద్యోగం పొందేంత వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. సర్పంచ్ లలితమ్మ, జ్యోతయ్య, సీడీపీఓ సక్కుబాయి, హ్యూమన్‌రైట్స్ అండ్ పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ అవేకింగ్ ఆర్గనైజర్ తిరుపతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ, సోషల్ వర్కర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు

ఒకరికి గాయాలు

ఇబ్రహీంపట్నం రూరల్: బైక్‌ను కారు ఢీకొకట్టగా విద్యార్థికి గాయలైన సంఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఆదిబట్ల ఎస్ఐ లక్ష్మినారయణ కథనం ప్రకారం.. మంకు పృథ్వీ సింహా అనే విద్యార్థి ఇబ్రహీంపట్నం నుంచి హైదరాబాద్‌కు బైక్‌పై వెళ్తున్నాడు. బొంగ్లూర్ ఔటర్ రింగ్‌రోడ్డు మొదటి రింగ్ వద్దకు వెళ్లగానే ఓ కారు అతివేగంగా వచ్చి పృథ్వీ సింహా బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో పృథ్వీసింహాకు గాయలయ్యాయి. ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అతడిని తరలించారు. తండ్రి మురళి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్థిక సమస్యలు తాళలేక

ఉరేసుకుని వ్యక్తి బలవన్మరణం

తలకొండపల్లి: ఆర్థిక సమస్యలతో సతమతవుతూ ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నా సంఘటన మండల పరిధిలోని చుక్కాపూర్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. చుక్కాపూర్‌కు చెందిన మల్లేశ్ (36) వృత్తి రీత్యా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. గురువారం ఉదయం పొలం పనులకెళ్లి మధ్యాహ్నం ఇంటికి తిరిగివచ్చాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేరు. రేకుల పైకప్పు రాడ్‌కు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడి భార్య మంగమ్మ, ఇద్దరు పిల్లలు అమ్మ వచ్చి చూసేసరికి అప్పటికే మల్లేశ్ మృతిచెందాడు. ఆర్థిక సమస్యలు తాళలేక అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు.

అన్ని హంగులతో పంచాయతీ భవనాలు

ఎమ్మెల్యే మంచిరెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలకు అన్ని వసతులతో భవనాల నిర్మాణం చేపట్టనున్నామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో నూతనంగా ఏర్పాటైన పిగ్లీపూర్, జాఫర్‌గూడ, గుంతపల్లి గ్రామాల్లో పంచాయతీ భవనాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతుండగా తాజాగా మూడు గ్రామ పంచాయతీల్లో ఒక్కో పంచాయతీ భవనానికి రూ.20లక్షల చొప్పున రూ.60 లక్షలతో మూడు గ్రామాల్లో నిర్మిస్తున్న పంచాయతీ భవనాలకు శంకుస్థాపన, మజీద్‌పూర్‌లో రూ. 12లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటైన గ్రామాల్లో ఇకనుంచి సౌకర్యవంతమైన పంచాయతీ భవనాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రేఖా, జెడ్పీటీసీ దాసుగౌడ్, వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, బాటసింగారం సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి, సర్పంచ్‌లు కోటా రాధాలక్ష్మారెడ్డి, లావణ్యారాధాక్రిష్ణ, పోచంపల్లి సుధాకర్‌రెడ్డి, వెంకటేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌గౌడ్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



జాఫర్‌గూడ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి